
# TG EAPCET–2026 Spot Admissions

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2026
Vol. VIII, Issue 38


















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
AUGUST 2026
Vol. VIII, Issue 38
http:softnet.telangana.gov.in




ఏ తత్త్వమైనా, ఏ బోధనైనా అంగీకరించే ఏకైక బంధం స్నేహబంధం, అందుకే ప్రతీ ఒక్కరి జీవితంలో స్నేహితునికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. అమ్మా, నాన్నలు, గురువులతో సమానంగా మన జీవితంలో ముఖ్య పాత్ర పోషించేది స్నేహ బంధం మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఇంతటి గుర్తింపు ఉన్న స్నేహబంధానికి ప్రత్యేకమైన రోజే ఆగస్టు మొదటి ఆదివారం నిర్వహించుకునే స్నేహితుల దినోత్సవం. 'వ్యక్తి ఎలాంటివాడో తెలుసుకోవాలంటే అతని స్నేహితులు ఎలాంటి వారో తెలుసుకుంటే సరిపోతుంది' అంటారు. దీన్ని బట్టి స్నేహితులకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడిప్పుడే కాలేజీ జీవితాలను ప్రారంభిస్తున్నవారికి ఈ అగస్టు నెల ఎంతో ముఖ్యమైనది. అన్ని అడ్మిషన్లు ముగించుకొని ఇక చదువులపై దృష్టిపెడుతుంటారు. అలాగే మరో ముఖ్యమైన అంశం కొత్త కాలేజీ, కొత్త క్యాంపస్, కొత్త స్నేహితులు మొదలవుతారు. అందుకే ఈ దశలో స్నేహం చేయడానికే బాగా ఆలోచించాలి. ఎందుకంటే ఒకసారి స్నేహం మొదలయ్యాక ఇంకా ఆలోచించలేం కూడా, కాబట్టి ఎవరు మంచో, ఏది చెడో అర్థం చేసుకొని మన వ్యక్తిత్వానికి అనువైన స్నేహితుల్ని ఎంచుకోండి. ముఖ్యంగా కెరీర్ కోసం శరవేగంగా సాగుతున్న ఈ కాలంలో స్నేహాలు సైతం ఆ కెరియర్ కు ఊతమిచ్చేవే కాబట్టి జాగ్రత్తగా ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. మరోసారి అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ... జీవితాన్ని పరిపూర్ణం చేసే స్నేహితులతో ఆనందంగా గడిపేద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరంట్ అఫైర్స్: ఆగస్ట్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యంగా కనిపిస్తున్నా... గుండె ఎందుకు అకస్మాత్తుగా ఆగిపోతుంది?
- రైతుమిత్ర: వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల విశేషాలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు

## విద్యా, ఉద్యోగ వార్తలు

### TG EAPCET–2026 ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి



తెలంగాణలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన TG EAPCET–2026 కౌన్సెలింగ్‌లో ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఆగస్టు 4న విడుదలైంది. ఫైనల్ ఫేజ్‌లో పాల్గొన్న విద్యార్థులు తమ లాగిన్ ద్వారా ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ఆర్డర్ డౌన్‌లోడ్ చేసుకుని, ఆగస్టు 5 నుంచి 7 వరకు సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేసే ప్రక్రియ జరిగింది. ఆ తర్వాత మిగిలిన ఖాళీలను Internal Sliding ప్రక్రియ ఆగస్టు 12–17 మధ్య, Spot Admissions ఆగస్టు 16 నుంచి ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో B.Tech ప్రవేశ ప్రక్రియలో సింహభాగం పూర్తయినట్టే.

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్...

Continued on page 06

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్...

Continued on page 04

### GENERAL STUDIES

సర్కారీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన పాఠ్యాంశాలు, పుస్తకాలు, శిక్షణా వనరుల ఎంపికపై అనేక సందేహాలు ఉంటాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా...

Continued on Page 08

### AROGYAMITHRA

అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం వంటి ప్రాణాంతక పరిస్థితులను నివారించడంలో సరైన అవగాహన, సకాలంలో పరీక్షలు, అత్యవసర సమయంలో సరైన స్పందన...

Continued on page 12

### RAITHUMITHRA

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు పెరగడంతో వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఎక్కువగా దక్షిణ భారతదేశంపై ఉంటుందని ఈ వారం టి – సాట్ నెట్వర్క్...

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## తెలంగాణ ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు:

2026–27 విద్యా సంవత్సరానికి తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల ప్రక్రియకు గడువును Telangana Board of Intermediate Education (TGBIE) ఆగస్టు 15 వరకు పొడిగించింది. బోర్డు పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు ఈ పొడిగింపు వర్తిస్తుంది. అడ్మిషన్ల సమయంలో సీట్ల పరిమితి, రిజర్వేషన్ నిబంధనలు, అర్హతలు, విదేశీ విద్యార్థులకు సంబంధించిన మార్గదర్శకాలను పాటించాలని బోర్డు సూచించింది. ఇప్పటికే కాలేజీలో చేరని విద్యార్థులకు ఇది మరో అవకాశం; కాబట్టి SSC/10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఆగస్టు 15 లోపు అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.



## తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై కొత్త పారదర్శకత చర్య:



తెలంగాణ School Education Department రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు 2026–27 విద్యా సంవత్సరానికి తరగతి వారీగా వసూలు చేస్తున్న ఫీజు వివరాలను నిర్దేశిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. దీనివల్ల తల్లిదండ్రులు వివిధ పాఠశాలల ఫీజు నిర్మాణాన్ని తెలుసుకునే అవకాశం ఉండటంతో పాటు, పాఠశాలలు అనుమతికి మించిన లేదా అనియంత్రిత ఫీజులు వసూలు చేస్తున్నాయా అనే అంశాన్ని శాఖ పర్యవేక్షించేందుకు వీలవుతుంది. ఈ చర్య ప్రైవేట్ పాఠశాలల ఫీజు వ్యవస్థలో పారదర్శకత పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చింది.

## ఆర్థికంగా వెనుకబడిన తెలంగాణ విద్యార్థినులకు కమర్షియల్ పైలట్ శిక్షణకు MoU:

తెలంగాణ Intermediate Education Department, IndiGoReach, BharatCares మధ్య 'Giving Wings to Fly' కార్యక్రమం కోసం ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన అర్హతగల యువతులకు కమర్షియల్ పైలట్ శిక్షణకు సహాయం అందించనున్నారు. కార్యక్రమంలో CPLతో పాటు ATR Type Rating, వసతి, భోజనం, మెడికల్ ఇన్సూరెన్స్, మెంటార్‌షిప్ వంటి సహాయాలు ఉన్నాయి. ప్రస్తుత కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం 18–35 సంవత్సరాల వయస్సు, 10+2లో English, Physics, Mathematicsతో ప్రతి సబ్జెక్టులో కనీసం 51 శాతం మార్కులు, ఆర్థికంగా బలహీన వర్గానికి చెందినవారై ఉండటం వంటి అర్హతలు ఉన్నాయి.



## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 03

- హిందీ కవి మైథిలి శరణ్ గుప్త జననం – 1886
- గుండె మార్పిడి రోజు
- వేగుంట మోహనా ప్రసాద్ మరణం (ప్రసిద్ధ తెలుగు కవి, రచయిత) – 2011
- ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీపాద పినాకపాణి జననం – 1913

"పుస్తకం గొప్పతనం అందులో ఉన్న విషయం మీద ఆధారపడదు, అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# జాతీయ స్థాయి – ఉద్యోగాలు

## SBI Clerk Special Recruitment Drive — 1,538 బ్యాక్‌లాగ్ పోస్టులు:



State Bank of India ఆగస్టు 7న Junior Associate (Customer Support & Sales), SBI Clerk పోస్టులకు ప్రత్యేక నియామక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ డ్రైవ్‌లో 1,538 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి. ఇవి ప్రధానంగా SC, ST, OBC కేటగిరీలకు చెందిన backlog vacancies కోసం ఉద్దేశించిన ప్రత్యేక నియామకం. ఆన్‌లైన్ దరఖాస్తులు ఆగస్టు 7 నుంచి 27, 2026 వరకు స్వీకరిస్తారు. అభ్యర్థి వయస్సు సాధారణంగా 20–28 సంవత్సరాల మధ్య ఉండాలి; గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉండాలి.

## SSC MTS–Havaldar 2025 ఫలితాలు – 8,071 మంది తదుపరి దశకు:



Staff Selection Commission (SSC) Multi-Tasking Staff (MTS) మరియు Havaldar 2025 Computer Based Examination ఫలితాలను ఈ వారంలో ప్రకటించింది. మొత్తం 8,071 మంది అభ్యర్థులు తదుపరి Physical Efficiency Test/ Physical Standard Test (PET/PST) దశకు షార్ట్‌లిస్ట్ అయ్యారు. అభ్యర్థులు తమ ఫలితాలు, cut-offలు, selection statusను SSC అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. Havaldar పోస్టులకు PET/PST ఉండగా MTS పోస్టుల ఎంపిక CBT ఆధారంగా కొనసాగుతుంది.

## NEET UG–2026 MCC Round-1 Choice Filling ప్రారంభం:



Medical Counselling Committee (MCC) NEET UG–2026 All India Quota counsellingలో Round-1 Choice Fillingను ఆగస్టు 7 సాయంత్రం 4 గంటలకు ప్రారంభించింది. అభ్యర్థులు MBBS/BDS తదితర అందుబాటులో ఉన్న కాలేజీలు, కోర్సులను తమ preference orderలో నమోదు చేయాలి. Choice Filling ఆగస్టు 13 ఉదయం 11 గంటలకు ముగుస్తుంది; Round-1 seat allotment ఫలితాలు ఆగస్టు 17న, allotted collegeల్లో reporting ఆగస్టు 18–22 మధ్య జరగనున్నాయి.


“చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది” – రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 04

- మొదటి ప్రపంచ యుద్ధం బ్రిటన్ జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో ప్రారంభమైంది – 1914
- ప్రముఖ హిందీ సినీ గాయకుడు కిషోర్ కుమార్ జననం – 1929
- నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభించబడింది – 1967
- భారతదేశం యొక్క మొట్టమొదటి అణు పరిశోధన రియాక్టర్ 'అప్సర' ప్రారంభించబడింది – 1956
- ప్రముఖ తెలుగు కవి జంధ్యాల పాపయ్య శాస్త్రి జన్మదినం – 1912
- రెడ్ క్రాస్ సొసైటీ బ్రిటన్లో స్థాపించబడింది – 1870

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో అర్థిమెటిక్ పార్టనర్షిప్, ప్రాఫిట్ & లాస్, సింపుల్ ఇంట్రెస్ట్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో ఇండస్ట్రీయల్ సెక్టర్, సర్వీస్ సెక్టర్ పాఠాలతో పాటు మ్యాథమెటిక్స్ లో భాగంగా వాల్యూమ్స్ – సర్ఫెసెస్, నంబర్ సిస్టమ్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Partnership (భాగస్వామ్యం) (పార్ట్-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| International Relations : OPEC \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Volumes & Surface Areas (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Percentages (శాతములు) (పార్ట్-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| International Relations : BRICS \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Volumes & Surface Areas (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Industrial Sector (భారతదేశంలో పారిశ్రామిక రంగం) (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Percentages (శాతములు) (పార్ట్-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| International Relations : SAARC \| T-SAT |

"గొప్ప ఆరోగ్య రహస్యం ఏమిటంటే ఆనందంగా పనిచేయడమే" – సరోజినీ నాయుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Pure Maths : Volumes & Surface Areas (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Industrial Sector (భారతదేశంలో పారిశ్రామిక రంగం) (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Profit & Loss (లాభ - నష్టములు ) (పార్ట్-1) |
| RRB - ALP - 2026 \| International Relations : Regional Trade Agreements Of India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Number System (సంఖ్యా వ్యవస్థ)(Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Industrial Sector (భారతదేశంలో పారిశ్రామిక రంగం) (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Industrial Sector (భారతదేశంలో పారిశ్రామిక రంగం) (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Profit & Loss (లాభ - నష్టములు ) (పార్ట్-2) |
| RRB - ALP - 2026 \| International Relations : ForeIgn Policy Of India (భారత విదేశాంగ విధానం ) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Number System (సంఖ్యా వ్యవస్థ)(Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Profit & Loss (లాభ - నష్టములు ) (పార్ట్-3) |
| RRB - ALP - 2026 \| General Knowledge : Internetional Organizations & Head Quarters \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Number System (సంఖ్యా వ్యవస్థ)(Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Service Sector (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Simple Intrest (సరళ వడ్డీ) (పార్ట్-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Countries, Capitals & Currency \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Service Sector (Part-2) \| T-SAT |


## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 05

- నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ (అమెరికన్ వ్యోమగామి, చంద్రునిపై అడుగు పెట్టిన మొదటి వ్యక్తి) పుట్టినరోజు – 1930
- జస్టిస్ లీలా సేథ్ హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యారు – 1991
- లాలా అమర్‌నాథ్ మరణం (భారతదేశపు మొదటి క్రికెట్ కెప్టెన్) – 2000
- హోండా కంపెనీ ని స్థాపించిన సొయిచిరో హోండా మరణం – 1991

"సంజాయిషీలు ఇచ్చుకుంటూ పోతే సమయం వృథాయే. తెలిసిన వాళ్లకది అవసరం లేదు, తెలియని వాళ్లకి చెప్పనవసరం లేదు" – జార్జ్ బెర్నార్డ్ షా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ హిస్టరీలో తెలంగాణ సాయుధ పోరాటం, ఆపరేషన్ పోలో పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. తెలంగాణ ఎకానమీలో ఆర్థిక సంస్కరణలు, డెవలప్మెంట్ ఇండెక్స్, నిరుద్యోగిత, పావర్టీ పాఠాలతో పాటు తెలంగాణ జియోగ్రఫీలో భాగంగా ప్రాజెక్ట్స్, సాయిల్స్, మినరల్స్, ఇండస్ట్రీస్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| Assistant Executive Engineer |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana History - Operation Polo (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు - నివేదిక (పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana History - Operation Polo (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Development Index \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు - నివేదిక (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Soils (నేలలు) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Nano Technology \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - International Trade (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: తెలంగాణ ప్రాంతీయ కమిటీ \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Soils (నేలలు) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Robotics ( Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - International Trade (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: పెద్ద మనుషుల ఒప్పందం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Robotics ( Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - నిరుద్యోగం(పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: 1969 ఉద్యమానికి కారణాలు - గమనం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Robotics ( Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Unemployment నిరుద్యోగం (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: 1969 ఉద్యమంలో వివిధ వర్గాల పాత్ర \| T-SAT |

"మీ హృదయంలో ఒక్కసారి అసూయకి తావిచ్చారంటే అది మీకు తెలియకుండానే పెరిగి మిమ్మల్ని కృంగదీస్తుంది" – డి. సివింజ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


## Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Industries (పరిశ్రమలు) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector ( Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Poverty (పేదరికం) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : ముల్కీ నిబంధనల పై కోర్టు తీర్పులు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography - Industries (పరిశ్రమలు) (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 06

- హిరోషిమా డే (యుఎస్ఏ చేత హిరోషిమా నగరంపై అణు బాంబు దాడి). ప్రపంచ హిరోషిమా రోజు" గా పాటిస్తారు – 1945
- పెన్సిలిన్ కనిపెట్టిన శాస్త్రవేత్త సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జననం – 1881
- తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జననం – 1934
- భారతదేశపు మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీ 'హర్ష' బొంబాయిలో జన్మించింది – 1986
- డాక్టర్ ఆచంట లక్ష్మీపతి (ఆయుర్వేద వైద్యుడు) మరణం - 1962

### టూరిజం అండ్ మేనేజ్ మెంట్ : ప్రత్యేక అవగాహన తరగతులు




టూరిజం అండ్ మేనేజ్ మెంట్ కోర్సుల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం పది నుండి పది గంటల ముప్పై నిముషాల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఎనిమిది నుండి ఎనిమిది గంటల ముప్పై నిముషాల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. టూరిజం అండ్ మేనేజ్ మెంట్ లో కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ ఇండియా, రిలిజియస్ టూరిజం ఇన్ ఇండియా, అగ్రికల్చర్ టూరిజం ఇండియా, హిల్ స్టేషన్ ఆఫ్ ఇండియా పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

## Tourism & Travel Management


| |
|---|
| Tourism & Travel Management: Module 12 \| Cultural Heritage Of India (Part-2) \| T-SAT |
| Tourism & Travel Management: Module 12 \| Cultural Heritage Of India (Part-3) \| T-SAT |
| Tourism & Travel Management: Module 13 \| Religious Tourism In India \| T-SAT |
| Tourism & Travel Management: Module 14 \| Architectural Tourism India \| T-SAT |
| Tourism & Travel Management: Module 15 \| Wild Life & Eco-Tourism Destinations In India \| T-SAT |
| Tourism & Travel Management: Module 16 \| Hill Stations of India (Part-1) \| T-SAT |
| Tourism & Travel Management: Module 16 \| Hill Stations of India (Part-2) \| T-SAT |

“ఒక రోజు నవ్వకుండా ఉన్నామంటే ఆ రోజంతా వ్యర్థమైనట్లే” – చార్లీచాప్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Gs for all CE

అన్ని పోటీ పరీక్షలకు టి–సాట్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్'




సర్కారీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన పాఠ్యాంశాలు, పుస్తకాలు, శిక్షణా వనరుల ఎంపికపై అనేక సందేహాలు ఉంటాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా టి–సాట్ నెట్‌వర్క్ అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కార్యక్రమాన్ని అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. గత వారం ఇండియన్ పాలిటీ, తెలంగాణ చరిత్ర, ఇండియన్ ఎకానమీ, రీజనింగ్ వంటి అంశాలను నిపుణులు బోధించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Telangana Economy - Telangana Policies (తెలంగాణ విధానాలు) \|General Studies for All Competitive Exams |
| General Science - Biology - Endocrinology (Part-2) \| General Studies for All Competitive Exams |
| Reasoning (Non Verbal) - Formation Of Figures \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - తెలంగాణలో గిరిజనులు - పండుగలు (పార్ట్ -2) \| General Studies for All CE |
| Economy & Developments - Planning (Part-1) \|\| General Studies for all Competitive Exams \|\| T-SAT |
| General Science - Biology - Immunity (Part-1) \| General Studies for All Competitive Exams |
| Reasoning (Non Verbal) - Figure Matrix \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement- తెలంగాణలో హస్తకళా రంగం - నైపుణ్యాలు \| General Studies for All Competitive Exams |
| Economy & Developments - Planning (Part-2) \| General Studies for All Competitive Exams |
| General Science - Biology - Immunity (Part-2) \| General Studies for All Competitive Exams |
| Reasoning (Non Verbal) - Grouping of Figures \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - ముల్కీ ఉద్యమం ఆవిర్భావం \| General Studies for All Competitive Exams |
| Economy & Developments - Planning (Part - 3) \| General Studies for All Competitive Exams |
| General Science - Biology - Cloning, Krutrima Garbhadharana & Cancer \| General Studies for All CE |
| Reasoning (Non Verbal) - Dice (Part-1) (పాచికలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - మిలిటరీ పరిపాలన మరియు పౌర పరిపాలన \| General Studies for CE \|T-SAT |
| Reasoning (Non Verbal) - Dice (Part-2) (పాచికలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"నేను సత్యమే పలుకుతాను. ఎవరినో సంతృప్తి పరచడం కోసం నా విధి నిర్వహణలో వెన్ను చూపలేను" – సర్దార్ వల్లభాయ్ పటేల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...


# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Economy & Developments - Indian Fiscal System Budget(P-1) \|General Studies for All Competitive Exams |
| General Science - Biology - Stem Cell Technology (మూలకణ - సాంకేతికత) \| General Studies for All CE |
| Telangana Movement - హైదరాబాద్ సంస్థానం విలీనం \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Economy & Developments - Indian Fiscal System Budget(P-2) \|General Studies for All Competitive Exams |
| Indian Polity - Introduction (భారత రాజ్యాంగం మరియు రాజకీయాలు) \| General Studies for All C.E |
| Reasoning (Non Verbal) - Cube And Cuboid (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Telangana Movement - బూర్గుల రామకృష్ణా రావు ప్రభుత్వం - చర్యలు \| General Studies for All CE |
| Reasoning (Non Verbal) - Cube And Cuboid (Part-2) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Economy & Developments - FRBM Act (Budget), Finance Commission (Part-3) \| General Studies for All CE |
| Indian Polity & Constitution - Seperation Of Power Theory \| GS For All |
| Telangana Movement - Bhudaanodhyamam (భూదానోద్యమం) \| General Studies for All CE |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 07

- భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మరణం – 1941
- వ్యవసాయ శాస్త్రవేత్త M.S. స్వామినాథన్ పుట్టిన రోజు – 1925
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం కరుణానిధి మరణం – 2018
- తెలుగు చిత్ర హాస్యనటుడు సుత్తివేలు జయంతి – 1947
- జాతీయ చేనేత దినోత్సవం

## Current Affairs: ఆగస్టు – 2026 లోని ముఖ్యమైన తేదీలు – ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన




పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, సమకాలీన అంశాలపై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం టి-సాట్ 'కరెంట్ అఫైర్స్' కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోంది. ఇందులో జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ స్థాయిలో చోటుచేసుకున్న ముఖ్యమైన పరిణామాలపై అవగాహన కల్పిస్తోంది. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను తెలుసుకోవడంతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే జ్ఞానాన్ని పొందవచ్చు. దీనిలో భాగంగా ఆగస్ట్-2026 నెలలోని ముఖ్యమైన తేదీలు, వాటి ప్రాధాన్యంపై ప్రత్యేక సమాచారాన్ని అందించింది. ఇందులో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం, జాతీయ చేనేత దినోత్సవం, క్విట్ ఇండియా ఉద్యమ దినం గురించి వివరించారు.

"ఎదుటి వారిపై అసూయ పడుతున్నామంటే అది మన ఆరోగ్యానికి చేటని గ్రహించాలి" – అబ్రహం లింకన్

All Rights Reserved.

EMPLOYMENT News



ఈ వారం విడుదలైన ముఖ్య ఉద్యోగ, ప్రవేశ నోటిఫికేషన్లు ఇవే.. ఎన్.ఎం.డి.సి. లిమిటెడ్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్, సికింద్రాబాద్ – ఆర్.ఆర్.బి. తదితర సంస్థల్లో పలు పోస్టులు, అలాగే స్కాలర్షిప్, డా.వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ, నేషనల్ లా యూనివర్సిటీ, ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో వివిధ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

## EMPLOYMENT News

- ఎన్.ఎం.డి.సి. లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
- ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు
- ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లో సైంటిస్ట్ – బి పోస్టులు
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులు
- ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ (క్లర్క్) పోస్టులు
- హైదరాబాద్ – నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో జూనియర్ రిసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు
- రాంచి – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ లో కార్పొరేట్ రిలేషన్ మేనేజర్, అడ్మినిస్ట్రేటివ్ అసోసియేట్, అసిస్టెంట్ మేనేజర్ తదితర పోస్టులు
- ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ లో ఎన్.సి.సి స్పెషల్ ఎంట్రీ పోస్టులు
- గాంధీనగర్ – రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ సివిల్ ఇంజినీర్ తదితర పోస్టులు
- సికింద్రాబాద్ – ఆర్.ఆర్.బి.లో సెక్షన్ కంట్రోలర్ పోస్టులు
- పశ్చిమ బెంగాల్ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో జూనియర్ రెసిడెంట్ పోస్టులు
- బెంగళూరు – హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో టెక్నికల్, నాన్ – టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- కొట్టాయం – మహాత్మాగాంధీ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ లో రిసెర్చ్ అసిస్టెంట్ పోస్టులు
- పూణే – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు

"పూల వాసన గాలి వాలును బట్టి వ్యాపిస్తుంది. మనిషి మంచిదనం మాత్రం నాలుగుదిక్కులకూ వ్యాపిస్తుంది" –

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## EMPLOYMENT News

- హిమాచల్ ప్రదేశ్ – ఎస్.జె.వి.ఎన్. లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులు
- ముంబై – భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో టెక్నీషియన్ పోస్టులు
- నాగ్ పూర్ – వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ లో మైనింగ్ సర్దార్, అసిస్టెంట్ ఫోర్ మన్(ట్రెయినీ)/ ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ పోస్టులు
- న్యూఢిల్లీ – సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ ల్యాబొరేటరీలో పెయిడ్ ఇంటర్న్ షిప్ పోస్టులు
- ఇండియన్ – కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లో సైంటిస్ట్ – బి పోస్టులు
- న్యూఢిల్లీ – సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ ల్యాబొరేటరీలో ఐటీఐ అప్రెంటిస్, డిప్లొమా అప్రెంటిస్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు
- ముంబై – టాటా మెమోరియల్ సెంటర్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- తెలంగాణ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ – మిన్స్–కమ్–మెరిట్ ద్వారా తొమ్మిదో తరగతి నుండి 12వ తరగతి స్కాలర్ షిప్ ప్రవేశాలు
- ఆంధ్రప్రదేశ్ – డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చరల్ యూనివర్సిటీలో బీఎస్సీ కోర్సులో ప్రవేశాలు
- ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ కోర్సులో ప్రవేశాలు
- ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో బీఎస్సీ(ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ప్రవేశాలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆంధ్రా యూనివర్సిటీలో డీఫార్మసీ కోర్సులో ప్రవేశాలు
- దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ లా యూనివర్సిటీలో యూజీ, పీజీ లా కోర్సులో కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) ద్వారా ప్రవేశాలు
- దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలు ఐఐఎంల్లో పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్ మెంట్, ఫెలో ప్రోగ్రామ్స్ ఇన్ మేనేజ్ మెంట్, పీహెచ్ డీ కోర్సులో కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్) ద్వారా ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 08

- క్విట్ ఇండియా తీర్మానం బొంబాయి ఎఐసిసి సెషన్‌లో ఆమోదించింది – 1942
- తిరుపతి వేంకట కవులలో ఒకడైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జననం – 1870
- యెల్లాప్రగడ సుబ్బారావు (భారతీయ జీవరసాయనవేత్త) మరణం – 1948
- ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు రోజర్ ఫెడరర్ పుట్టినరోజు – 1981
- ప్రముఖ రచయిత్రి పి.యశోదారెడ్డి జననం – 1929
- ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ మరణం – 2010

"బాధ మనల్ని బలవంతులను చేస్తుంది, వైఫల్యం విజయానికి కావాల్సిన వివేకాన్ని సమకూర్చుతుంది" – సిసిరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర ఆరోగ్యంగా కనిపిస్తున్నా గుండె ఎందుకు అకస్మాత్తుగా ఆగిపోతుంది?!



అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం వంటి ప్రాణాంతక పరిస్థితులను నివారించడంలో సరైన అవగాహన, సకాలంలో పరీక్షలు, అత్యవసర సమయంలో సరైన స్పందన అత్యంత కీలకమని ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జీతేందర్ జైన్ గారు స్పష్టం చేశారు.ఆరోగ్యంగా కనిపిస్తున్నా... గుండె ఎందుకు అకస్మాత్తుగా ఆగిపోతుంది?!" అనే అంశంపై నిర్వహించిన ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో, బయటకు పూర్తిగా ఆరోగ్యంగా కనిపించే వ్యక్తులు కూడా ఎందుకు ఆకస్మికంగా కుప్పకూలుతున్నారో లోతుగా చర్చించారు. గుండెపోటు (Heart Attack) మరియు అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం (Sudden Cardiac Arrest) మధ్య ఉన్న తేడాలను వివరించడంతో పాటు, గుండె నాళాల్లో బ్లాకులు లేకపోయినా గుండె ఆగిపోవడానికి గల కారణాలను వెల్లడించారు. గుండె విద్యుత్ వ్యవస్థలో లోపాలు, పుట్టుకతో ఉండే సమస్యలు, జీవనశైలి మార్పులు, అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ప్రభావం వంటి అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించారు. యువకులు, క్రీడాకారులు కూడా ఎందుకు ఈ ప్రమాదానికి గురవుతున్నారో వివరించారు. అలాగే, శరీరం ముందుగా ఇచ్చే హెచ్చరిక సంకేతాలు, మహిళల్లో కనిపించే ప్రత్యేక లక్షణాలు, నిద్రలో గుండె ఆగిపోవడానికి కారణాలు వంటి ముఖ్య విషయాలను వివరించారు. ECG, 2D Echo, TMT, Holter Monitor, CT Coronary Angiography వంటి పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో CPR (Cardiopulmonary Resuscitation) మరియు AED (Automated External Defibrillator) వినియోగం ప్రాణాలను ఎలా కాపాడగలవో వివరించి, ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యాలను నేర్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. మొత్తంగా, సరైన జీవనశైలి – సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, సరిపడ నిద్ర, ఒత్తిడి నియంత్రణ – ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 09

- ప్రపంచ స్వదేశీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం / ప్రపంచ ఆదివాసి దినోత్సవం
- జపాన్ లోని నాగసాకి పట్టణముపై అమెరికా అణుబాంబు ప్రయోగించింది – 1945
- క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం (ఆగస్టు క్రాంతి దివాస్) – 1942
- తెలుగు రచయిత జాలాది రాజారావు జననం – 1932

## రైతుమిత్ర: వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక



గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు పెరగడంతో వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఎక్కువగా దక్షిణ భారతదేశంపై ఉంటుందని ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఓ. సంపత్ తెలియజేసారు. వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అనే అంశంపై మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలపై ఎలాంటి ప్రభావం ఉంటుందో తెలియజేశారు. అలాగే అంతర పంటల వల్ల కలిగే ప్రయోజనాలు, ఆలస్యంగా విత్తడానికి అనువైన పంటల గురించి వివరించారు. అదేవిధంగా పంటలకు ఎలాంటి ఎరువులను వాడాలోతెలుపుతూ, తేమను ఎక్కువకాలం ఎలా నిల్వ చేయాలో తెలియజేసారు. పంటలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, మల్చింగ్, కలుపు, నీటి యాజమాన్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అలాగే అంతర్కృషి వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" – రూజ్‌వెల్ట్

All Rights Re-

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

ఆగష్టు 13th

MANOMITHRA

04:00PM – 05:00PM

ఆగష్టు 14th

AAROGYAMITRA

04:00PM – 05:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

ఆగష్టు 10th RYTHUMITRA 04:00PM – 05:00PM

ఆగష్టు 11th HORTICULTURE 04:00PM – 05:00PM

ఆగష్టు 12th SAGUCHATTALU 04:00PM – 05:00PM

ఆగష్టు 15th VYAVASAYAM 04:00PM – 05:00PM

ఆగష్టు 16th Spoorthy 11:00AM – 12:00PM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు TGPSC AEE RECRUITMENT

06:00AM – 06:30AM 06:30AM – 07:00AM

07:00AM – 07:30AM 07:30AM – 08:00AM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

ఆగష్టు 10th

SPOORTHY 05:00PM – 06:00PM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

TOURISM & TRAVEL MANAGEMENT COURSE

08:00PM – 08:30PM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

RRB LOCO PILOT EXAM SPECIAL

06:00 AM to 06:30 AM 06:30 AM to 07:00 AM

07:00 AM to 07:30 AM 07:30 AM to 08:00 AM

ఆగష్టు 16th

AAROGYAMITHRA 11:00AM - 12:00PM

ఆగష్టు 10th

MANOMITHRA 12:00PM – 01:00PM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు

DR. BROAU 01:00PM – 02:00PM

ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు CURRENT AFFAIRS

02:30PM – 03:00PM

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: ని | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br><br>ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br><br>ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>10:00AM – 10:30AM<br><br>ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 09:30PM 09:30PM – 10:00PM<br>10:00PM – 10:30PM 10:30PM – 11:00PM | ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM<br><br>ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM – 11:00AM<br>09:00PM – 10:00PM<br><br>ఆగష్టు 10th – ఆగష్టు 16th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

You Tube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET